వజ్రోత్సవానికి వేళాయే..

- ముస్తాబైన పాలెం డిగ్రీ కళాశాల, పాఠశాల
- 60ఏండ్లుగా విద్యాపరిమళాలు
- 1963 నుంచి 2023 వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బిజినేపల్లి, జనవరి 27: విద్యానిలయంగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని పాలెం గ్రామం ఎంతో ప్రఖ్యాతిగాంచింది. రాష్ట్రంలోనే ఏ గ్రామంలో విద్యాసంస్థని నెలకొల్పని సమయంలో 1963 నుండే ఇక్కడ ఎన్నో విద్యాసంస్థలు పాలెం గ్రామ నిర్మాత అయిన తోటపల్లి సుబ్రమణ్యం శర్మ ఏర్పాటు ఏసి ఈ ప్రాంత ప్రజలకు చదువును అందిస్తున్నారు. కాగా 60 ఏండ్లు పూర్తి చేసుకున్న తరుణంలో నేడు వజ్రోత్సవాల సందర్భంగా 1963 నుంచి 2023 మధ్యకాలంలో పాలంలోని పలువిద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని అట్టహాసంగా నిర్వహించనున్నారు. వేడుకలకు సంబంధించి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని చిన్న కుగ్రామంగా ఉన్న పాలెం గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి ప్రపంచానికే చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిగా సుబ్బయ్య గుర్తింపు తెచ్చుకున్నారు. 23.04.1926లో తోటపల్లి సుబ్రమణ్యశర్మ జన్మించి 23.06.1986లో స్వర్గస్తులయ్యారు. గ్రామంలో 1928లో చిన్న పాఠశాలను ప్రారంభించారు. 1958లో 5వ తరగతి, 1959లో 6వ తరగతి, 1960లో 7వ తరగతి, 1961లో 8, 9 తరగతులు ప్రారంభించారు. అనంతరం 1962లో హెచ్ఎస్‌సీ, సీయూసీ ఏర్పాటు చేశారు. వీటితోపాటు 5.9.1962లో సైన్స్ కళాశాలకు శంకుస్థాపన చేయగా, 1963లో మొదటి సంవత్సరం విద్యను కళాశాలలో ప్రారంభించారు. 1964, 1965లో రెండు, మూడో సంవత్సరం కళాశాలలో బోధన ప్రారంభించారు. వీటితోపాటు 1964లో ఇక్కడ ఓరియంటల్(తెలుగు) కళాశాలను ఏర్పాటు చేశారు.

ఇక్కడ చదివిన వారు ప్రపంచ వ్యాప్తంగా వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. ఇక్కడ విద్యా సంస్థ నెలకొల్పి వేల మంది విద్యార్థులకు పాలెం గ్రామ నిర్మాత సుబ్బయ్య మార్గదర్శకంగా నిలిచారు. నాటినుంచి నేటి వరకు ఆయన ఆశయసాధన కోసం గ్రామ పూర్వ విద్యార్థులు కృషి చేస్తున్నారు. గ్రామంలోని విద్యాసంస్థలు నెలకొల్పి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేశారు.

పాలెంలోని డిగ్రీ కళాశాల

వజ్రోత్సవాలకుము స్తామైనస భా వేదిక

తోటపల్లిసుబ్రమణ్యశర్మ

గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

జీపీభ వనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి, జనవరి 27 : గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని తోటపల్లిలో పంచాయతీ భవనంతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌తో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. తోటపల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులుతది తరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్,జనవరి 27: నాగర్‌కర్నూల్ శాసన సభ్యుడిగా గెలుపొందిన తర్వాత మొదటిసారి తన స్వగ్రామం తూడుకుర్తికి వెళ్లిన ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, కురుమ సంఘం భవనాన్ని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.20 లక్షలతో నిర్మించతలపెట్టిన పల్లె దవాఖానా పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు గ్రామంలోని పబ్బతి ఆంజనేయస్వామికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ కోటయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీభ వనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

శ్రీశైలం డ్యాం వద్ద చేపల మృత్యువాత

శ్రీశైలం డ్యాం ముందు భాగంలో మృతి చెందిన చేపలు

శ్రీశైలం, జనవరి 27 : శ్రీశైలం డ్యాం వద్ద ఐదు రోజులుగా చేపలు మృత్యువాతకు గురవుతున్నాయి. డ్యాం నుంచి వరద బయటకు వెళ్లే చోట నీటి నిల్వలు పూర్తిగా తగ్గడంతోనే చేపలు మృతి చెంది ఉండొచ్చని మత్స్యకారులు భావిస్తున్నారు. శనివారం ఉదయం రెండు పవర్ హౌస్‌లకు సమీపంలోని గేజింగ్ గుంతల వద్ద కుప్పలు తెప్పలుగా చేపలు పడి ఉన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇరిగేషన్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టి చేపలను కాపాడాలని మత్స్యకారులు కోరుతున్నారు. దీనికి తోడు రోజురోజుకూ డ్యాంలో నీరు ముదురు ఆకుపచ్చ రంగులోకి మారుతుండడంతో దుర్వాసన పెరిగిపోయిందని స్థానికులు చెబుతున్నారు. కాగా తెలంగాణ పవర్ హౌస్‌లో జనరేటర్లకు కెమికల్‌వాష్ చేసి వ్యర్థాలను నదిలోకి విడిచిపెట్టడంవల్లే ఈ పరిణామాలు సంభవిస్తున్నాయన్న అవాస్తవాలను ప్రచారం చేయడంలో నిజం లేదని టీఎస్ జెన్కో అధికారులు చెబుతున్నారు. ప్లాంట్‌లోని అన్ని యూనిట్లలో కేవలం సర్వీస్ మాత్రమే జరుగుతుందని తెలిపారు. ప్లాంట్‌లో ఉపయోగించిన నీటిని రివర్స్ పంపింగ్ ద్వారరి జర్వాయర్‌లోకి మాత్రమే పంపే అవకాశం ఉందన్నారు.

దుర్గామాత మండపం పరిశీలన

కొల్లాపూర్, జనవరి 27: పట్టణంలోని ఆ ర్డీవో కార్యాలయానికి ఎదురుగా నిర్మించతలపెట్టిన దుర్గామాత మండపం నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహిముదాబేగం, పలువురు కౌన్సిలర్లతో కలిసి కమిషనర్ సాం టెరాజయ్య శనివారం పరిశీలించారు. అలాగే బండయ్యగుట్ట వద్ద అసంపూర్తిగా ఉన్న కల్యాణమండపం పనులను పరిశీలించారు. త్వ రగా పనులు పూర్తి చేయాలని, వినియోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు. ఆదివారం నుంచి ఖాదర్‌భాషా దర్గా ఉర్సు ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలోము న్సిపల్‌క మిషనర్ రాజయ్య, కౌన్సిలర్లు నరసింహారావు, ఉన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 27 : అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో 2023-24 విద్యా సంవత్సరంకు గాను ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు సంబంధించి కౌన్సెలింగ్ తరగతులు జనవరి 28వ తేదీ నుంచి నెల్లికొండ చౌరస్తా సమీపంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతున్నట్లు సమన్వయకర్త శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. అలాగే 2023-24 విద్యా సంవత్సరంకి కొత్తగా అడ్మిషన్ తీసుకోవాలనుకునే వారు చివరి అవకాశంగా జనవరి 31వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు7 3829297 79కి సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

తెలకపల్లి, జనవరి 27: విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని చదువుకోవాలని, ఎలాంటి ఆపద వచ్చినా కాపాడేందుకు షీటీమ్ ఉందని షీటీమ్ హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య అన్నారు. శనివారం పెద్దపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు షీటీమ్ పని తీరును, ఆపదలో ఫిర్యాదు చేయడం వంటివి, సోషల్ మీడియాపై అవగాహన కల్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989.
NT-MBNR

BUSINESS OFFER
★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319806

PLOT FOR SALE
★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319807

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మాదకద్రవ్యాల కట్టడికి చర్యలు

- జిల్లాలో నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు
- విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలి
- ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలో కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ఉ దయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 27: జిల్లాలో మాదక ద్రవ్యాల కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. కళాశాలలు, పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో కమిటీలు ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వాలని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు డ్రగ్స్ విషయంలో తెలంగాణ సాంస్కృతిక కళా బృందం, పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సూచించారు. దవాఖానకు వచ్చే కేసుల్లో మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చిన కేసులను రికార్డు చేయాలని, జిల్లాలోని అన్ని మెడికల్ షాపుల్లో మత్తు పదార్థాల విక్రయంపై పర్యవేక్షణ ఉండాలని, నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి రవి నాయక్‌ను ఆదేశించారు. అటవీ ప్రాంతంలోనూ నిఘా పెట్టాలని, వ్యవసాయ పొలాల్లో గంజాయి సాగుపై వ్యవసాయ విస్తరణాధికారులు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖాధికారులు సమన్వయంతో కట్టడి చేయాలని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, డీఎఫ్‌వో రోహిత్, డీఈవో గోవిందరాజులు, వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ నుంచి ఇమ్యూనైజేషన్ అధికారి రవినాయక్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి డీఎస్పీలు మోహన్‌కుమార్, కృష్ణకిషోర్, పార్థసారథి నాగర్‌కర్నూల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నర్సింహులు, ఎక్సైజ్ శాఖ నుంచి సుధాకర్, డీపీవో కృష్ణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

తెలకపల్లి, జనవరి 27: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై రామేశ్వర్‌రెడ్డి చెప్పారు. తెలకపల్లిలోని సీఎల్‌ఆర్ విద్యాసంస్థల్లో శనివారం నిర్వహించిన యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. మత్తు పదార్థాలు విక్రయించడానికి కొన్ని సంఘ విద్రోహ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వారికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసినందుకు విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజామహేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రకాశ్‌రెడ్డి, సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

మర్డర్ కేసులో సీఐ సస్పెన్షన్

నాగర్‌కర్నూల్, జనవరి 27: నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఓ మర్డర్ కేసులో నిందితుడు రామాటి సత్యనారాయణయాదవ్‌కు సహకరించిన సీ.ఐ జక్కుల హన్మంతును మల్టీజోన్-2 ఐజీపీ తరుణ్‌జోషి సస్పెండ్ చేసినట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. కేసు విచారణలో నిందితుడికి సహకరించినట్లుగా తేలడంతో నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జక్కుల హన్మంతు సంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్నారు.

అమ్రాబాద్ సీఐ బదిలీ

అమ్రాబాద్, జనవరి 27: అమ్రాబాద్ సీఐ ఆదిరెడ్డిని శనివారం బదిలీ చేసింది. మల్టీజోన్-2లో రిపోర్ట్ చేయాలని అందులో పేర్కొన్నారు. సూచించారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 27: కొల్లాపూర్ సీఐ యాలాద్రి మల్టీజోన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మల్టీజోన్ సెకండ్, హైదరాబాద్ నుంచి ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. కాగా సూర్యాపేట జిల్లానుంచి మహేశ్‌ను కొల్లాపూర్ సీఐగా బదిలీ చేశారు.

ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో మహిళ మృతి

నాగర్‌కర్నూల్, జనవరి 27: నాగర్‌కర్నూల్ నుంచి అచ్చంపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఓ మహిళ గుండెపోటుతో మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకున్నది. నాగర్‌కర్నూల్ బస్టాండ్ నుంచి అచ్చంపేట వైపు వెళ్తున్న బస్సులో ఎక్కిన మహిళ డిపో సమీపానికి వెళ్లే సరికి గుండెపోటు రావడంతో బస్సులోనే కిందపడిపోయింది. దీంతో అదేబస్సులో మహిళను నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించగా, వైద్యులు పరీక్షించి మృతి చెందిందని తెలిపారు. ఆమె వద్ద ఉన్న ఆధార్ కార్డులోని అడ్రస్ ప్రకారం లింగాల మండలం జినుకుంటకు చెందిన గోరెంట్ల బంగారమ్మ(41)గా గుర్తించారు. దీంతో మృతదేహాన్ని మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

వ్యక్తి ఆత్మహత్య

తిమ్మాజిపేట, జనవరి 27: మండలంలోని కోడుపర్తికి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన మంద మల్లారెడ్డి(35) శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒంటరిగా ఉంటున్న అతను మానసిక సమస్యలతో ఇబ్బందిపడుతున్నాడని, ఈ క్రమంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని తల్లి దేవమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

అచ్చంపేటరూరల్, జనవరి 27: మండలంలోని ఆంజనేయతండాకు చెందిన యువకుడు వాసునాయక్ (26) శనివారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డారని బంధువులు తెలిపారు. ఇదే విషయమై సిద్దాపూర్ ఎస్సై శేఖర్ గౌడ్‌ను వివరణ కోరగా ఆత్మహత్మకు సంబంధించి ఫిర్యాదు అందలేదన్నారు.

ఏడుగురిపై కేసునమోదు

ఉప్పునుంతల, జనవరి27: అదనపు కట్నం కోసం వేధించిన ఏడుగురిపై శనివారం కేసు నమోదు చేశామని ఉప్పునుంతల హెచ్‌సీ మల్లయ్య తెలిపారు. ఆ వివరాలు.. ఉప్పునుంతలకు చెందిన స్వాతి, బాలానగర్ మండలం చిన్నరేవల్లికి చెందిన డ్రైవర్ కోనేరు శేఖర్ 13ఏండ్లక్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లి సందర్భంగా రూ.10 లక్షల నగదు, 5 తులాల బంగారం, గ్లామర్ బైకు కట్నంకింద ఇచ్చారు. రెండేండ్ల తర్వాత శేఖర్ ఓ యువతితో వివాహేతర సంబంధం పెట్టుకొని స్వాతిని మానసికంగా, శారీరకంగా వేధిస్తూ, అదనపు కట్నం తేవాలని చిత్రహింసలు పెట్టాడు. అలాగే అత్త చెన్నమ్మ, ఆడపడుచులు అంజమ్మ, హంసమ్మ, శీల, మరుదులు మల్లేశ్, వెంకటేశ్వర్లు వేధించడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ తెలిపారు.

పెరుగుతున్న లైంగిక వేధింపులు

- జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సబిత

కోడేరు, జనవరి 27: సమాజంలో సమాచార వ్యవస్థ విస్తృతం కావడం వల్ల మహిళలు, బాలికలపై లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని జిల్లా న్యాయసేవా అధికారసంస్థ కార్యదర్శి నాగర్ కర్నూల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత పేర్కొన్నారు. కోడేరులో మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు, బాలికలు కొందరి మోసపూరిత మాటలను నమ్మి సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారని, దీంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. 14 ఏండ్లలోపు బాలికలకు న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయసేవలు అందిస్తున్నామని అలాగే ఎస్సీ, ఎస్టీ, పిల్లలకు కూడా ఉచిత న్యాయం అందిస్తామని చెప్పారు. కావున జిల్లా న్యాయసేవా అధికార సంస్థ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు బాలికలతో వినియోగదారుల చట్టంపై వారంటీ గ్యారెంటీల తేడాల గురించి అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ జూనియర్ సివిల్‌జడ్జి ఆర్‌వీఎస్ఎస్ మిథున్‌తేజ, కొల్లాపూర్ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న గుంటి, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరాంఆర్య, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘునాథశర్మ, కొల్లాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంతరెడ్డి, ప్రిన్సిపాల్ రేష్మ, సిబ్బంది దేవిక పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నజి ల్లా సివిల్ జడ్జి సబిత

నేటి నుంచి కొల్లాపూర్ ఖాదర్‌బాషా ఉర్సు

ఉత్సవాలకు ముస్తాబైన ఖాదర్‌బాషా దర్గా

కొల్లాపూర్, జనవరి 27: కొల్లాపూర్ హజ్రత్ సయ్యద్ షా ఖాదర్ బాషా ఉర్సే షరీఫ్ ఉత్సవాలు ఆదివారం సాయంత్రం 7గంటలకు గంధోత్సవంతో ప్రారంభమవుతాయి. ఈ ఉత్సవాలు ఈనెల 30వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు నిర్వాహకులు దర్గాను ముస్తాబు చేశారు. దర్గాకు వచ్చి మొక్కులు చెల్లించుకునే భక్తుల కోసం గత ఏడాది అప్పటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తన సొంత నిధులు సుమారు రూ.12లక్షలతో దర్గా ప్రాంగణం లో పెద్ద షెడ్‌ను నిర్మించారు. అలాగే ముస్లింలు రంజాన్, బక్రీద్ పండుగల సందర్భంగా ప్రార్థనలు చేసుకోవడానికి వీలుగాగా మైనార్టీ నాయకులు కోరిక మేరకు సమీపంలో ఉన్న ఈద్గాను సుమారు రూ.6లక్షల అంచనాలతో ఈద్గా ప్లాట్‌ఫాం విస్తరణ చేయించారు. గత ఏడాది జూన్‌లో ఏసీడీఎఫ్ కింద సుమారు రూ.కోటి వ్యయంతో పట్టణం నుంచి ఖాదర్ భాషా దర్గా వరకు సీసీరోడ్డు నిర్మాణం చేయించడంతో భక్తుల రాకపోకలు మెరుగుపడ్డాయి. ముస్లింలు ఇలవేల్పుగా ఖాదర్‌బాషా దర్గాను హిందువులే అధికసంఖ్యలో దర్శించుకుంటారు. మేకపోతులు, పొట్టేళ్ల నైవేద్యంతో మొక్కులు చెల్లిస్తారు.

నేడు గంధోత్సవం..

28వ తేదీ సాయంత్రం 7గంటలకు పట్టణంలోని జామే మజీద్ నుంచి గంధోత్సవం దర్గాకు చేరుతుంది. 29న రాత్రి 7గంటలకు నాతే షరీఫ్, 8గంటలకు జల్సా, 11గంటలకు ఖవ్వాలి నిర్వహించనున్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవితే ఉత్తమ ఫలితాలు

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 27: వసతిగృహాల విద్యార్థులు ఒక లక్ష్యంతో పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో షెడ్యూల్ కులాల వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో వసతిగృహాల్లో పదోతరగతి చదివే వెయ్యి మంది విద్యార్థులకు వార్షిక పరీక్షలపై శనివారం అవగాహన తరగతులు నిర్వహించారు. సమావేశంలో షెడ్యూల్ కులాల అధికారి రాంలాల్, బీసీ సంక్షేమాధికారి శ్రీధర్‌జీ, పీడీ డీఆర్‌డీఏ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్, ఉప సర్పంచ్ సస్పెన్షన్

నాగర్‌కర్నూల్, జనవరి 27: జిల్లాలోని ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ సర్పంచ్ శిరీష, ఉప సర్పంచ్ చిట్టెమ్మను కలెక్టర్ ఉదయ్‌కుమార్ సస్పెండ్ చేశారు. గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని గ్రామస్తుడు నర్సింహారావు గతంలో ఫిర్యాదు చేయగా, విచారణలో రుజువు కావడంతో శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

కొల్లాపూర్ కళాకారుడికి అవార్డు

కొల్లాపూర్, జనవరి 27: మండలంలోని అంకిరావుపల్లికి చెందిన కళాకారుడు జీకే వెంకటేశ్‌కు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ నుంచి నంది అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్ ప్రస్తుతం కొల్లాపూర్ ప్రభుత్వ సివిల్ దవాఖానలో ఫార్మసిస్ట్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది, టీఎన్జీవోస్ నాయకులు అభినందించారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు భూమిపూజ

వెల్దండ, జనవరి 27 : మండలంలోని అజిలాపూర్ పంచాయతీ అంతిరెడ్డిపల్లిలో ఆంజనేయస్వామి ఆలయం ఎదుట ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు సర్పంచ్ కాలే లక్ష్మమ్మ, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ సులోచనమ్మ, బీఆర్ఎస్ మండల నాయకుడు కొట్ర కరుణాకర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఫిబ్రవరి 13,14,15 తేదీల్లో ఉత్సవాలుంటాయని వారు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, జంగారెడ్డి, తిరుపతియాదవ్ తదితరులు ఉన్నారు.

సమావేశం వాయిదా

తిమ్మాజిపేట, జనవరి 27: మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ విస్తృతస్థాయి సమావేశాలు వాయిదా వేసినట్లు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. ఆ దివారం పాలెం కళాశాలలో పూ ర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నందువల్ల త మ సంఘం ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 4కు మార్చినట్లు తెలిపారు.

గువ్వల అమలను కలిసిన బీఆర్ ఎస్ నాయకులు

గువ్వల అమలను కలిసిన సింగారం బీఆర్ ఎస్ నాయకులు

అచ్చంపేటరూరల్, జనవరి 27: జీబీఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమలను మండలంలోని సింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మహిళలు కలిశారు. పదర మండలం వంకేశ్వరం సైదులు బాబా దర్గా దర్శనానికి వెళ్లిన ఆమెను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారిలో బీఆర్ఎస్ మహిళలు వెంకటమ్మ, అలివేల, మౌనిక, మల్లిక, రజిత, నాయకులు ఉన్నారు.